


గురువారం | 18 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3


# చిన్న పిల్లల్లో టీబీ వ్యాధిని గుర్తించాలి



**ఖమ్మం జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు**

**మధిర, ప్రజాజ్యోతి:** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా క్షయనివారణ ప్రోగ్రాం ఆఫీస్ ర్ డాక్టర్ వరి కూటి సుబ్బారావు ఆకస్మికము గా మండలం లోని పీహెచ్ సీ దెందుకురు, మాటూరు పేట, మధిర పి పి యూనిట్ ను విజిట్ చేసి క్షయ వ్యాది కీ సంబంధించినా సేవలు గురించి డాక్టర్స్ ను అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా జెనరల్ ఓ పి సేవలు సిబ్బంది హాజరు తదితర విషయాలు గురించి వాకబ్ చేసినారు డాక్టర్ సుబ్బారావు మాట్లాడు తూ ఫీల్డ్ లెవల్ లో

మిగతా 2 లో...



**సమస్యాత్మక గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**కల్లూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పెనుబల్లి మండలం చింతగూడెం, ఏరుగట్ల, లంకపల్లి, కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఎన్నికల బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతం గా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్ లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# ప్రశాంతంగా సర్పంచ్ ఎన్నికలు




**సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన ఎసిపి వసుంధర ఐపీఎస్**

**సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సత్తుపల్లి మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ సందర్శించారు. తుంబూరు గ్రామంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరగటం పోలీస్ సిబ్బంది పకడ్బందీగా డ్యూటీలు చేయడం నిదర్శనం అన్నారు.

# స్వాతంత్ర సమరయోధురాలు మృతి

**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని కండ్రిక గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామునూరి కృష్ణార్జున రాజు తల్లి సామునూరి సుశీలమ్మ(90) స్వాతంత్ర్య సమరయోధురాలు బుధవారం ఉదయం 9:00 గంటలకు ఆమె స్వగృహంలో మరణించారు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెళ్ల సాయి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరు వెంకటేశ్వర రెడ్డి చావా రామకృష్ణ ముల్పూరీ శ్రీనివాసరావు యరమల పూర్ణ చంద్రారెడ్డి అనుమోలు కృష్ణారావు పంబి సాంబశివరావు బంజర సర్పంచ్ వేమిరెడ్డి అన్నపూర్ణ కండ్రిక సర్పంచ్ భూక్యా రాము కండ్రిక ఉప సర్పంచ్ వేజెళ్ల శ్రీనివాసరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు యూత్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీవి మధుర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు సుశీలమ్మ కుటుంబానికి సంతాపం తెలియజేసినారు



# ఓటు వేశాడు... గుండె పోటుతో మృతి చెందాడు



**సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి ):** ఓటు వేశాడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బేతుపల్లి గ్రామపంచాయతీలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం 3వ విడత స్థానిక ఎన్నికల సర్పంచి అభ్యర్థుల పోరులో అదే గ్రామానికి చెందిన నాగులవంచ సత్యనారాయణ (72) అనే వ్యక్తి ఉదయం 08:00 గంటలకు ఓటు వేసి బయటకు వచ్చి నీరసంగా ఉంది,కళ్ళు తిరుగుతున్నాయని కుర్చీలో కూర్చున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినారు. మృతుడికి ఇద్దరు అబ్బాయిలు,ఒక అమ్మాయి భార్య కస్తూరిబాయి ఉన్నారు. చివరిసారి ఓటు వేసి మృతి చెందడంతో పంచాయతీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# చిన్న పిల్లల్లో టీబీ వ్యాధిని గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి...)

చిన్న పిల్లల్లో శ్వాస కొశా వ్యాదు లు గురించి మరియు నిమ్ము (టీబీ వ్యాది ) గురించి ఊపిరి తిత్తు లు కు గురి ఐయ్యేక్షయ వ్యాది కాకుండా మిగతా శరీర అవయా వాలు కు చోకే విధానం స్లామ్ ఎర్యా లొ నివసించే ప్రజల్లో ఎక్కువ మంది పిల్లలు టీబీ జబ్బులు గురికాకుండ చూడాలి అని వివరించారు. ఈ కార్య క్రమం లొ డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్. డాక్టర్ వీర బాబు డాక్టర్ రామ్మహోన్ నాయక్ హెడ్ నర్సు సైలెజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ శరత్ టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ టీబీ నోడల్ పర్సన్ లంకా కొండ య్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి మిగతా వైద్య ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది ఎల్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా అమ్ములు

## నాకు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు:అమ్ములు



**సత్తుపల్లి డిసెంబర్17 (ప్రజా జ్యోతి) :**స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బేతు పల్లి సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ రెబల్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) వారి ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ నుండి కొప్పుల శ్రీనివాస రావు పోటీలో ఉండగా బుధవారం సర్పంచ్ ఎన్నికలు జరగడంతో తుది ఫలితాలు విడుదల అనంతరం దొడ్డ రాజేంద్రప్రసాద్ సర్పంచి స్థానాన్నికైవసం చేసుకోవటమే కాకుండా, అత్యధిక మెజారిటీతో వార్డులను గెలుపు సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెబెల్ అభ్యర్థిగా వేసినా,నన్ను ఆదరించిన బేతుపల్లి గ్రామపంచాయతీ ఓటరు దేవుళ్ళకు కృత జ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. నన్ను నమ్మినందుకు, నాకు ఓటేసినం దుకు గ్రామపంచాయతీలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా,పరిపాలన అందిస్తానని ఆనందం వ్యక్తం చేశారు.

# పోరా హోరు పోరులో కాంగ్రెస్ పై చేయి

## భరణిపాడులో కాంగ్రెస్ అభ్యర్థి పర్సా ప్రసాద్ రావు విజయం



**వేంసూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** మండల పరిధిలో భరణిపాడు గ్రామం లో ప్రజా జ్యోతి ఊహించిన ట్టుగానే హోరా హోరు కొనసాగింది చివరి వరకు విజయం ఎవరిని వరిం చునో అర్థం కానీ పరిస్థితి నెలకొంది ప్రతివార్డులో పోరు రసవత్తరగా కొన సాగింది చివరకు కాంగ్రెస్ అభ్యర్థిని విజయం వరించింది కాంగ్రెస్ అభ్యర్థి పరసా ప్రసాదరావు టిఆర్ఎస్ అభ్యర్థి లంక రాధ పై 25 ఓట్ల మెజార్టీతో గెలి చారు. మొత్తం 8 వార్డులకు గాను 5వార్డులు కాంగ్రెస్ 3 వార్డులు బి ఆర్ యస్ గెలుపొందాయి.

# కల్లూరు మండలంలో గెలిచిన సర్పంచ్ అభ్యర్ధులు

## కల్లూరు మండలంలో స్థానిక సమరం ఉత్కంఠ భరితం గా జరిగాయి.

## కల్లూరు మండల పరిధి లోని చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ ప్రజల తీర్పు ఇరు పార్టీలకు టైగా మారింది.

**కల్లూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం లో స్థానిక ఎన్ని కల సమరంలో నేనా నువ్వా అంటూ ఫోటో పోటీగా సాగిన ఎన్నికల్లో మండల పరిధిలోని 23 గ్రామ పంచా యతీలలో ఎన్నికలు జరగవలసి ఉండగా నారాయణపురం, బత్తుల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్య ర్థులు ఏకగ్రీవం కాగా ఓబుల్ రావు బంజర్ లో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా కాగా సర్పం చుల విషయంలోనే కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర అభ్యర్థి ఇద్దరు మధ్యన పోటీ నెలకొంది ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంతో ప్రజల యొక్క తీర్పు బహు బాగుగా ఉంది. అదేవి ధంగా కల్లూరు మండలంలో సర్పంచి ఫలితాలలో తొలి ఫలితం పోచారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ కట్ట ధనమ్మ గెలుపొం దారు, కొర్లగూడెం గ్రామపంచాయతీ గ్రామ పెద్దలు బలపరిచిన అభ్యర్థిని మోదుగు నాగజ్యోతి అత్యధిక మెజా ర్టీతో గెలిచారు, పేరువంచ గ్రామపం చాయతీ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి గెలుపొందగా ముగ్గు వెంకటాపురం టిఆర్ఎస్ పార్టీ వడ్లమూడి బేబీ స్వరాజ్యం కైవసం, లక్ష్మీపురం సర్పంచి కాంగ్రెస్ అభ్యర్థి భూక్య రవీంద్ర నాయక్, ముచ్చవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి శీలం కోటేశ్వరమ్మ, ఓబుల్ రా బంజర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మాలోత్ అను రాధ నరసింహ, యజ్ఞం నారాయణ పురంలో తెలుగుదేశం పార్టీ బలపరి చిన అభ్యర్థి కంచ పోగు సుజాత గెలు పొందగా, గోకారం గ్రామపంచా యతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ శ్రీనివాసరావు గెలుపొందారు, లింగాల బిఆర్ఎస్ పార్టీ వేము కృష్ణ గెలుపొందారు, ఎర్రబోయినపల్లి టిఆ ర్ఎస్ పార్టీ పొట్రూ శ్రీనివాసరావు గెలుపొందరు, చంద్రుపట్ల బిఆర్ఎస్ పార్టీ కాటమనేని విజయలక్ష్మి గెలు పొందగా, రఘునాథ గూడెం కాంగ్రెస్ పార్టీ కుక్క సుధారాణి కైవసం చేసు కోగా, ఉత్కంఠ భరితము గా సాగిన ఓట్లు లెక్కింపు ప్రక్రియలో చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచి బిఆర్ఎస్ పార్టీ మరియు పాలెపు రామారావు బలపర్చిన అభ్యర్థి జినుగు శ్రీనివాస రావు గెలుపొందారు, పెద్ద కోరు కొండి కాంగ్రెస్ అనుసంధానం దేవవ రపు నాగమణి గెలుపొందారు, వెన్న వల్లి బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పాటి లక్ష్మి, మర్లపాడు బిఆర్ఎస్ పార్టీ చిన్ని కృష్ణ, తెలగవరం గ్రామం లో బిఆ ర్ఎస్ పార్టీ రాజ్యలక్ష్మి, తాళ్లూరు వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోగా పాయపూరు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోలేటి శ్రీని వాసరావు గెలుపొందారు. రాజకీ యాల కు అతీతంగా ప్రముఖులు తమ సత్తాలను చాటుకునేందుకు సత్త మతాలు పడు తూ పెట్టిన అభ్యర్థులు బోల్తా పడ్డారు గెలుపు గుర్రాలే పని చేసే వారికి ప్రజలు ప ట్టంకట్టారు అనుటకు కల్లూరు కల్లూరు మండలం లోని ప్రజల తీర్పు ఎంతో గొ ప్పగా మారింది కొన్నిచోట్ల డబ్బు ప్రభావం మరికొన్ని చోట్ల అభ్యర్థి ప్రభావం మరి కొన్ని చోట్ల పార్టీల ప్రభావం తో కల్లూరు మండలంలో అక్కడక్కడ చెదురు ముదు రు సంఘటనలు చోటు చేసుకున్న గాని ప్రజల తీర్పు బహు బాగుగా మారింది.
















# సింగరేణి మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

## నేటి ఫలితాల్లో 28 కాంగ్రెస్ కైవసం,5 స్వతంత్ర అభ్యర్థులు,1 సిపిఐ, 1 బిఆ ర్ఎస్

**కారేపల్లి, డిసెంబర్ 17 ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో బుధవారం జరిగిన మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. మండలంలో మొత్తం 41 గ్రామపం చాయతీలలో ఆరుగురు సర్పంచులు ఏకగ్రీవం కాగా, మిగి లిన 35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు బుధవారం ఎన్నికలు జరిగాయి. గేట్ కారేపల్లి (కాంగ్రెస్) అభ్యర్థి పూసం ఎల్లయ్య తన ప్రత్యర్థిపై 206 మెజారిటీతో గెలుపొం దారు. గంగారం తండా స్వతంత్ర అభ్యర్థి నూనావత్ కిరణ్ కుమార్ 140 మెజార్టీతో గెలుపొందగా, నాను నగర్ తండా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ విజ య కుమారి 92 ఓట్ల ఆధిక్యం సాధించారు. కోమట్ల గూడెం కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రిపోతు జయసుధ 76 ఓట్ల మెజారిటీ సాధించగా, తొడితల గూడెం స్వతంత్ర అభ్య ర్థి బానోతు ప్రియాంక 230 ఓట్ల ఆధిక్యం తో గెలుపొందారు. విశ్వనాథపల్లి కాం గ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ రాజు 31 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, గుట్ట కింద గుం పు కాంగ్రెస్ అభ్యర్థి ఉండం రాఘవులు గెలుపొందారు. మంగలి తండా కాంగ్రెస్ అభ్యర్థి ధారావత్ వెంకటేశ్వర్లు 195 ఓట్ల మెజారిటీతో, అప్పాయిగూడెం స్వతంత్ర అభ్యర్థి దండు ప్రవీణ్ 7 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎర్రబోడు సర్పంచ్ అభ్యర్థిగా ఈసాల అలివేలు మంగ 327 ఓట్ల మెజారిటీతో గెలుపొంద గా, గుంపెల్లగూడెం కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ కృష్ణవేణి 229 ఓట్ల మెజారిటీ తో, పోలం పల్లి కాంగ్రెస్ అభ్యర్థి ధారావత్ హేమలత బాలాజీ 30 ఓట్ల మెజారిటీ తో గెలిచారు. పాత కమలాపురం కాంగ్రెస్ అభ్యర్థి తేజావత్ బాబురావు 26న్న ఓట్ల మెజారిటీతో, రేగులగూడెం కాంగ్రెస్ అభ్యర్థి ఈ సం మూతి వీరస్వామి 50 ఓ ట్ల మెజారి టీతో గెలుపొందారు.మొట్ల గూడెం కాంగ్రెస్ అభ్యర్థి పొడుగు పెంట య్య 120 ఓట్ల మెజారిటీ సాధించగా, చీమలపాడు కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ ల లిత 148 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. మాణిక్యారం కాంగ్రెస్ అభ్యర్థి భూ క్యా పద్మ 183 ఓట్ల మెజారిటీతో, సూర్య తండా కాంగ్రెస్ అభ్యర్థి బానోతు రాం దా స్ 27 ఓట్ల మెజారిటీతో, రావోజి తండ కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా బాలు 200 ఓట్ల మెజారిటీ సాధించగా, పాటి మీద గుంపు కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ సుజాత ఓ ట్ల మెజా రిటీతో విజయం సాధించారు. పేరుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి బాణోత్ ప ద్మా వతి 504 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, గాదెపాడు కాంగ్రెస్ అభ్యర్థి భూ క్యా రంజిత్ కుమార్ 204 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గేట్ రేలకాయలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి కేలోత్ మంగ. ఓట్ల మెజారిటీతో, బాజుమ ల్లాయి గూడెం సి పిఐ అభ్యర్థి కోరం కోటమ్మ 43 ఓట్ల మెజా రిటీతో, సీతారాంపురం స్వతం త్ర అభ్య ర్థి మూడ్ కిషోర్ 27 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కొమ్ముగూడెం కాంగ్రెస్ అ భ్యర్థి కల్తి భద్రయ్య 118 ఓట్ల మెజారిటీతో, చిన్న మడంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి బా నోతు పద్మ.ఓట్ల మెజారిటీతో గెలుపొం దగా, జైత్రం తండా గ్రామపంచాయతీ లో మాత్రం బి ఆర్ ఎస్ అభ్యర్థి మూడ్ జయంతి తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పై 113 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. బజ్జా తండా కాంగ్రెస్ అభ్యర్థి వాం కుడోత్ హనుమంతరావు 120 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, మాదారం కాం గ్రెస్ అ భ్యర్థి అజ్మీరా ఉమారాణి 18 ఓట్ల ఆధిక్యం తో గెలుపొందారు. రేల కాయలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి తేజావత్ శిరీష. ఓట్ల మెజారి టీతో, దుబ్బ తండా స్వతంత్ర అ భ్యర్థి ఆంగోత్ మత్రూ నాయక్ 167 మెజార్టీతో గెలుపొందారు. కాగా మండల కేంద్రమైన కారేపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి మేదరి వీర ప్రతాప్ (టోనీ) 300 ఓట్ల మె జారిటీతో గెలుపొందారు. భాగ్యనగర్ తండా అభ్యర్థి బానోత్ హీరాలాల్ 122 ఓ ట్ల మెజారిటీ సాధించారు. ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా గుగులోతు రాజు విజయం సాధించారు. బుధ వారం జరిగిన 35 సర్పంచ్ స్థా నాలకు 28 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 5 స్వతంత్ర అభ్యర్థులు, కాగ బి ఆర్ ఎస్, సిపిఐ ఒక్కొక్క స్థానంలో గెలుపొందారు.కాగా ఏక గ్రీవం అయిన పంచాయతీలలో మూడు సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్, ఒకటి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఒకటి బి ఆర్ ఎస్, మరో స్థానాన్ని ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుచుకు న్నారు. కాగా సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందిన వారిని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అభినందించారు.

# కొత్తూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ కైవసం

- సర్పంచ్ అభ్యర్థిగా అయి నంపూడి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి





**సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల పోరులో కొత్తూరు గ్రామపంచా యతీలో గల అభ్యర్థి అయినసంపూడి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ తరఫున,ప్రత్యర్థి అయిన అయినం పూడి సత్యనారాయణ బి ఆర్ ఎస్ స ర్పంచ్ ఎన్నికలు జరగగా, తుది ఫలితా లకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఉప సర్పంచ్ గా మూడో వార్డు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి గెలుపొందడంతో ఉప సర్పంచ్ పదవి కైవసం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఆదరించి,అభిమానించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజే శారు. గ్రామ అభివృద్ధిలో అందరం కలిసికట్టుగా ఏకతాటిపై ఉండి,కొ త్తూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి మెరుగైన కృషి,సమిష్టిగా అందరం చేద్దామని హామీ ఇచ్చారు. అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మంత్రులు సహాయ సహకారాలతో అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు. గెలుపు అనంతరం సంబ రాలు జరుపుకున్నారు.

## బుగ్గపాడు బి.ఆర్.ఎస్ నుండి బొడ్డు రోజాలక్ష్మి ఘనవిజయం

- నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- కష్టానికి ప్రతిఫలం ఇచ్చిన బుగ్గపాడు గ్రామస్తులు
- సంబరాల్లో బిఆర్ఎస్ నాయకులు



**సత్తుపల్లి డిసెంబర్17 (ప్రజా జ్యోతి):**మూడవ స్థానిక సంస్థ ల సర్పంచ్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బుగ్గపాడు గ్రామ పంచా యతీలో బొడ్డు రోజాలక్ష్మీ సర్పంచ్ బరిలో ఉన్నారు. బుధ వారం జరిగిన ఎన్నికల ఫలితాల్లో 10 వార్డులకు 10 వార్డులు బిఆ ర్ఎస్ కైవసం చేసుకోవడంతో, సర్పంచ్ అభ్యర్థి అత్యధిక ఓట్లు మెజారిటీతో సర్పంచ్ పదవి కైవసం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా రోజాలక్ష్మి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని, లబ్ధి పొందిన వారు మర్చిపోకుండా గుర్తుంచుకొని ఓటు వేసి అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారని ఓటర్ మహాశయులందరికీ అభినందనలు తెలియజేశారు. మీరు ఓటు వేసి నందుకు ఇంకా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ఎట్టి పరిస్థితిలోనూ రాజీ పడ కుండా,ప్రతి ఒక్కరికి న్యాయం సమకూర్చేలా,నా శాయశక్తుల మీ అందరికీ సేవలు అందిస్తానని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, ఇప్పటినుండి 5 సంవత్సరాల పరిపాలనలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,మీ అందరికీ చేదోడు,వాదోడుగా ఉంటా నని తెలియజేశారు. అభివృద్ధికి డోకా లేకుండా,మీ అందరి సహాయ,సహకా రాలు కావాలని అందరం కలిసి ఏకాభిప్రాయంతో అభివృద్ధిలో ముందు అడు గులు వేద్దామని సూచించారు. మీ అందరి ఓట్లు వేసి గెలిపించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అభినందనలు తెలియజేశారు.

## వేంసూరు మండలంలో ఎర్రన్నల జెండా




**వేంసూరు డిసెంబర్ 17 ప్రజాజ్యోతి** వేంసూరు మండల పరిధిలోని శంభుని గూడెం గ్రామంలో 12 ఓట్ల మెజారిటీతో బి ఆర్ యస్ పై సీపీఎం విజయం దీనితో ఏంసరం మండలంలో సిపిఎం జండా రేపరేపాలడింది.

## గంగారాన్ని గెలిపించిన యువ నాయకుడు మధుబాబు: కాకర్ల రేవతి

- ఒంటి చేత్తో విజయం సాధించిన మధుబాబు
- ఓటర్ మహాశయులకు ధన్యవాదాలు...గెలుపు చక్రం తిప్పిన మధుబాబు







**సత్తుపల్లి డిసెంబర్17(ప్రజా జ్యోతి):**సర్పంచ్ ఎన్నికల బరిలో గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకర్ల రేవతి అయిన కనసాని కమల బరిలో ఉండగా,తుది ఫలితాలు అనంతరం కాకర్ల రేవతి సర్పంచ్ స్థానాన్నికైవసం చేసు కుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగారం గ్రామపంచాయతీ అభి వృద్ధి ప్రదాత, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన )వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఎంతటి ఉత్కంఠ పోరుకైన ఎదురుగా నిలబడి,తనదైన శైలిలో గ్రామపంచాయతీ గెలవడానికి చక్రం తిప్పారని, గెలుపొందటానికి ముఖ్య కారకులు వారని ప్రజ లకు ఆమె తెలిపారు. నన్ను ఆదరించి,అభిమానించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తున్నానని తెలిపారు. శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగ మయి దయానంద్, గ్రామ పెద్దలు,గ్రామస్తులు అందరి సహాయ సహకారా లతో,గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందు ఉంచుతానని, ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉంటామని,అందరికీ అందుబాటులో ఉంటూ ఉత్తమ పరిపాలన అంది స్తామని అన్నారు. అనంతరంమధుబాబు మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఓటర్ మహాశయులు రేవతిని గెలిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అన్ని విధాల అభివృద్ధి చేసి గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలియజే శారు. అనంతరం సంబరాల్లో పాల్గొన్నారు.

## ఏ ఐ ఆర్ ఆర్ ఎఫ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీధర్ పిలుపుమేరకు ఖమ్మం రైల్వే పెన్షనర్ల ధర్నా

- పెన్షన్స్ అనేది రిటైర్డ్ ఎంప్లాయిస్ హక్కు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**ఏ ఐ ఆర్ ఆర్ ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నడుస్తున్న ధర్నాకు మద్దతుగా రైల్వే పెన్షనర్స్ సెక్రెటరీ ఆర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ధర్నా చేస్తూ రైల్వే పెన్షన్స్ ఆఫీస్ ఖమ్మం నుండి రైల్వే స్టేషన్ వరకు నిరసన ర్యాలీనీ నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పై 8వ పే కమిషన్ లో జరిగే ప్రభుత్వ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్స్ విధా నాన్ని కొనసాగించాలని , ఎనిమిదవ పే కమిషన్ లో కూడా ఎంప్లాయిస్ తో పాటు పెన్షనర్స్ బెనిఫిట్స్ కొనసాగించాలని , సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి శ్రీ వైవి చంద్ర చూర్గ్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని , పెన్షన్స్ అనేది రిటైర్డ్ ఎంప్లాయిస్ హక్కు . పెన్షనర్స్ డే సందర్భంగా డిఎస్ నకార చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు .మొట్టమొదటిగా పెన్షన్ ఇప్పించిన మహానయుడని ఎంతోమంది రిటైర్డ్ ఎంప్లాయిస్ జీవితంలో వెలుగు నింపి మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు . ఈ కార్యక్ర మంలో ప్రెసిడెంట్ సత్యనారాయణ , ట్రెజరర్ కోటేశ్వరరావు , అసిస్టెంట్ సెక్ర టరీ ఆర్ సత్యనారాయణ , వైస్ ప్రెసిడెంట్ ఎండి అంకుశ్ ఆలి , ఎండి ఖాదర్ , ఎం కుమార్ స్వామి , విజయరావు , పి ప్రేమేందర్ , వి రాయానంద , జి వెంకటే శ్వర్లు ,అసిస్టెంట్ ఎస్ ఇ ఇ ఎల్ నరసింహ , భారతమ్మ , సైదమ్మ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .

## ఆదరణ సేవా ఫౌండేషన్ లో అనాధలకు దుప్పట్లు పంపిణీ





**మధిర ప్రజా జ్యోతి :**మున్సిపాలిటీ పరిధిలోగల ఆదరణ సేవా ఫౌండే షన్ నందు అనాధలు బుధవారం నాడు మన తెలంగాణ స్టాఫ్ రిపో ర్టర్ నాళ్ల శ్రీనివాసరావు వాళ్ల నా న్న గారు నాళ్ళ వెంకట రామారా వు గారి తిధి సందర్భంగా ఆదరణ సేవా ఫౌండేషన్ లో ఉంటున్న అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసి నారు. తదుపరి నాళ్ళ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక సందర్భంగా ఇటు వంటి అనాధలకు అన్నదానాలు మరియు బట్టల రూపంలో మరియు ఆర్థికం గా అందజేస్తే ఇటువంటి అనాధాశ్రమంలో నడిపే వారికి ఎం తో కొంత సహా యం చేసిన వారు అవుతామని అలాగే ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక పబ్బానికి సేవ చేస్తూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాళ్ళ జీవన కృష్ణ, నాళ్ళ మురళీకృష్ణ, నాళ్ళ శ్రీనివాసరావు, మాధవరపు నాగేశ్వరరావు, మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవీ , బాణాల శంకరాచారి ఆదరణ సేవా ఫౌండేషన్ అధ్యక్షు రాలు నిస్సి హరిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

- వేంసూరు మండలం పోలింగ్ శాతం 90

**వేంసూరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి :** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగింది ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎటువంటి గొడవలకు అవకాశం లేకుండా పోలీసు వారు చాలా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించారు వేంసూర్ మండలం మొత్తం మీద 90% పోలింగ్ జరిగింది. అత్యల్పంగా మర్లపాడులో 85% అత్య ధికంగా శంభు నిగూడెంలో 95% పోలింగ్ జరిగింది.

